క్లుప్తంగా

భట్టిని గెలిపించాలి..

మధిర: వచ్చే ఎన్నికల్లో మధిర నుంచి సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్కను మరోమారు గెలిపించేందుకు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ సభ్యుడు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లిలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎస్సీల రిజర్వేషన్లు పెంచడమే కాక రైతు రుణమాఫీ, రూ.500కే సిలిండర్ తదితర పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు తూమాటి నవీన్‌రెడ్డి, ఆదూరి శ్రీను, కరివేద రాంబాబు, పగడాల జితేంద్రకుమార్, ధర్మపురి నర్సింహారావు, చింతల రాము, మల్లవరపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

వైరా: తల్లడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన నిరుపేద మెడిసిన్ విద్యార్థి ఆదూరి వంశీకిరణ్‌కు వైరా మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డుకు చెందిన వేమూరి సత్యనారాయణ, స్వరూపారాణి దంపతులు మంగళవారం రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. తమ కుమారులు వేమూరి సుధీర్, అజయ్ సహకారంతో మెడిసిన్ విద్యార్థికి ఐదేళ్ల పాటు ఏడాదికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందించనున్నట్లు దంపతులు తెలిపారు. గుడిమెట్ల మోహన్‌రావు, విసన్నపల్లి కృష్ణ, ఆదూరి నారాయణ పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

పెనుబల్లి: నానాటికీ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సీపీఎం నాయకుడు చలమాల విఠల్‌రావు డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తకారాయిగూడెంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఇకనైనా దృష్టి సారించడంతో పాటు పేదలకు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా, బుధవారం నుంచి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు గాయం తిరుపతిరావు, పొట్రు రాజారావు, పొట్రు ప్రసాద్, నూనె కుటుంబరావు, దిరిశాల రాము, కన్నెగంటి నరేశ్, మూడు నాగయ్య, సత్యనారాయణ, నాగరాజు పాల్గొన్నారు.

ఎల్ఈడీ బల్బులు పంపిణీ

పెనుబల్లి: ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న ఎల్ఈడీ బల్బుల పంపిణీని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీఈ యాదగిరి, ఏఈ భుజేంద్రకుమార్ మాట్లాడుతూ నాణ్యమైన బల్బులను మూడేళ్ల వారంటీతో అందిస్తున్నట్లు తెలిపారు. కరెంట్ బిల్లు సమర్పించి రూ.125కు ఐదు బల్బులు తీసుకోవచ్చని, 60 వాట్స్, 100 వాట్స్ ఎర్ర బల్బులు ఇస్తే అదనంగా రాయితీ ఉంటుందని చెప్పారు. విద్యుత్ బిల్లుల చెల్లింపు కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలోని స్త్రీశక్తి భవనం కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

గేదెల వేలంతో రూ.31,500 ఆదాయం

సత్తుపల్లిరూరల్: మండలంలోని కాకర్లపల్లి పంచాయతీ బందెలదొడ్డిలో ఉన్న రెండు గేదెలకు మంగళవారం వేలం నిర్వహించారు. సర్పంచ్ కంచర్ల రమాదేవి, అధికారుల ఆధ్వర్యన వేలం నిర్వహించగా పంచాయతీకి రూ.31,500 ఆదాయం లభించింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సీహెచ్ చైతన్యతో పాటు కంచర్ల నాగయ్య, నాగార్జున వెంకటాచారి, పరిమి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో పోషకాహారం

ఎర్రుపాలెం: గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు చిరుధాన్యాలతో పోషకాహారం లభిస్తుందని ఐసీడీఎస్ ఏసీడీపీఓ కృష్ణశ్రీ తెలిపారు. మండలంలోని కొత్తపాలెంలో మంగళవారం చిరుధాన్యాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సూపర్‌వైజర్ శశి షర్మిలాదేవి, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఏన్కూరు: మధ్యాహ్న భోజన వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల రాములు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇకనైనా బిల్లులు పెంచి ప్రతినెలా సక్రమంగా చెల్లించాలన్నారు. మరియమ్మ, కమలమ్మ, రుక్మిణమ్మ, సుగుణమ్మ, సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

కారేపల్లి: డాక్టర్ అంబేడ్కర్ యువజన సమాఖ్య మండల కమిటీని మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అశోక్ వివరాలు వెల్లడించారు. మండల అధ్యక్షుడిగా మర్సకట్ల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా ఎర్రబోతు సందీప్, ప్రధాన కార్యదర్శిగా గుండమల్ల కార్తీక్‌కుమార్, కార్యదర్శిగా పెంద్ర రాజేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గొల్లమందల విజయ్‌కుమార్‌తోపాటు మరో ఐదుగురిని నియమించినట్లు తెలిపారు.

ఎందుకు కట్టారో.. ఏమో?!

- తల్లాడలో నిరుపయోగంగా మార్కెట్ కమిటీ గోదాం
- రూ.40 లక్షలతో నిర్మించినా రైతులకు ఉపయోగపడని వైనం
- కల్లాల వద్దే పంట అమ్ముకుంటున్న అన్నదాతలు



మల్లవరం సమీపాన నిర్మించిన గోదాం (ఇన్‌సెట్) శిథిలావస్థకు చేరిన గోదాం గేటు

తల్లాడ: రైతుల అవసరాలకు ఆసరాగా నిలిచేందుకు మార్కెట్ కమిటీ నిధులతో నిర్మించిన గోదాం అలంకారప్రాయంగా మారింది. ధాన్యం, పత్తి, అపరాలను నిల్వ చేసుకునేందుకు తల్లాడలో గోదాంను నిర్మించారు. కానీ కారణాలేమిటో తెలియకున్నా గోదాం ఎవరికీ ఉపయోగపడడం లేదు. తల్లాడ మండలం మల్లవరం సబ్‌స్టేషన్ పక్కన 2004 సంవత్సరంలో రూ.30 లక్షలు వెచ్చించి మార్కెట్ కమిటీ గోదాం నిర్మించింది. రూ.10 లక్షలతో ప్రహరీగోడ, ప్లాట్ ఫారం నిర్మించగా.. మొత్తంగా రూ.40 లక్షలు వెచ్చించారు.

అలంకారప్రాయమే..

గోదాం నిర్మించి 19 ఏళ్లు గడుస్తున్నా ఎవరికీ ఉపయోగపడడం లేదు. ఐకేపీ ఆధ్వర్యాన ఇక్కడ తొమ్మిదేళ్ల క్రితం వరి ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఆ తర్వాత మళ్లీ ఎలాంటి కొనుగోళ్లు జరగడంలేదు. అలాగే, వరి, పత్తి, ఇతర అపరాలను రైతులు నిల్వ చేసుకునే అవకాశం కూడా ఇవ్వకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఫలితంగా రైతులు పంట ఉత్పత్తులు నిల్వ చేసుకునేందుకు వీల్లేక కల్లాల వద్దే అమ్ముకుంటున్నారు. ఇదే అదనుగా ప్రైవేట్ వ్యాపారులు తాము చెప్పిందే ధర అన్న చందంగా వ్యవహరిస్తుండడంతో రైతులకు నష్టం జరుగుతోంది. ఇక ఏటా సొసైటీ ఆధ్వర్యాన గోదాం వద్ద కేవలం వరి ధాన్యాన్ని మాత్రమే కొంటుండగా మిగతా సమయాల్లో వినియోగానికి నోచుకోవడం లేదు.

అందుబాటులోకి తీసుకురావాలి



మార్కెట్ కమిటీ గోదాంను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలి. పంటలను దాచుకోవాలంటే గిడ్డంగులు లేవు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గోదాం రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటే మా లాంటి వారికి మేలు జరుగుతుంది.

– కిన్నెర కృష్ణయ్య, రైతు, రామానుజవరం

రైతులకు ఉపయోగపడాలి



రూ.లక్షలు వెచ్చించి గోదాం నిర్మించి వదిలేశారు. దీంతో రైతులు పంట ఉత్పత్తులను దాచుకొనేందుకు అవకాశం లేక నిలువునా అమ్ముకోవాల్సి వస్తోంది. ఇకనైనా రైతులు ధాన్యం, ఇతర పంటలు దాచుకునేలా గోదాంను ఉపయోగంలోకి తేవాలి.

– మూకర ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా

మార్కెట్ కమిటీ గోదాంను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ఎవరూ శ్రద్ధ చూపడం లేదు. దీంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. రాత్రయితే చాలు మందుబాబులు అడ్డాగా మార్చుకుంటుటున్నారు. ఒక్కోసారి పగలు కూడా మద్యం తాగే వారితో హడావుడిగా ఉంటుందని సమాచారం.

పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం



సత్తుపల్లి: ఇంటి పరిసరాలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్



చింతకాని: నాగిలిగొండలో బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న పంచాయతీ సిబ్బంది

సత్తుపల్లి: పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దూరమవుతాయని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ అన్నారు. మంగళవారం డ్రైడే లో భాగంగా అంబేద్కర్‌నగర్, వెంగళరావునగర్, హనుమాన్‌నగర్‌లో జ్వరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమిషనర్ సుజాత, డాక్టర్ అవినాష్, సూపర్‌వైజర్ నర్సింహారావు, దాసరి శ్రీనివాసరావు, నాగరాజు, విజయమ్మ, కుమారి, కృష్ణవేణి, సాయమ్మ, కామేశ్వరి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతకాని మండలంలో..

చింతకాని: మండలంలోని పలు గ్రామాల్లో డ్రైడే నిర్వహించారు. ఉపసర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం



వేంసూరు: మహిళను పరీక్షిస్తున్న డాక్టర్ ఇందుప్రియ

వేంసూరు: మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే బలమైన సమాజం ఏర్పడుతుందని.. అందుకే మహిళల కోసం ప్రత్యేకంగా 'ఆరోగ్య మహిళ' కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ అమలుచేస్తున్నారని ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు తెలిపారు. వేంసూరు పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మంళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైద్యులు ఇందుప్రియ, పల్లవి, మేఘన, ఎంపీడీఓ రమేశ్‌తో పాటు వెంకటనారాయణ, నాయుడు వెంకటేశ్వరరావు, రహీం పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళా క్లినిక్ ప్రారంభం

పెనుబల్లి: మండలంలోని లంకాసాగర్ పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళా క్లినిక్‌ను ఎంపీపీ లక్కినేని అలేఖ్య మంగళవారం ప్రారంభించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ సీతారం, జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావుతో పాటు వంగా గిరిజాపతిరావు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

ముదిగొండ: మహిళల కోసం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పీటీసీ పసుపులేటి దుర్గ సూచించారు. స్థానిక పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళా క్యాంపును వారు ప్రారంభించారు. వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, సర్పంచ్ మందడపు లక్ష్మీ, కోటి, అనంతరాములు, అరుణదేవి తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వైద్యశిబిరాలు

సత్తుపల్లిరూరల్: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాని సర్పంచ్ కంచర్ల రమాదేవి కోరారు. మంగళవారం మండలంలోని కాకర్లపల్లిలో గంగారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో నాగార్జున వెంకటాచారి, పరిమి వెంకటేశ్వరరావు, కంచర్ల నాగయ్య, పంచాయతీ కార్యదర్శి చైతన్య, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ మండలంలో..

తల్లాడ: మండలంలోని రంగంబంజర, గొల్లగూడెం గ్రామాల్లో మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. తల్లాడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి ఉచితంగా ముందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి రత్నమనోహర్, నీలిమ, మహేశ్వర్‌రావు, భాస్కర్‌రావు, పెద్ద పుల్లయ్య, మరియమ్మ, భద్రమ్మ, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై మౌనం వీడాలి



మధిర: దీక్షలో పాల్గొన్న ఎంఎస్‌పీ నాయకులు

మధిర: ఎస్సీ వర్గీకరణపై ప్రధాన రాజకీయ పార్టీలు మౌనం వీడాలని ఎంఎస్‌పీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోట హనుమంతరావు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎంఎస్‌పీ నియోజకవర్గ నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష మంగళవారం రెండోరోజుకు చేరింది. కార్యక్రమంలో రాయవరపు దేవదాసు, వేల్పుల పవన్‌కల్యాణ్, తడకమల్ల పుల్లయ్య, రాజారత్నం, రాజేశ్, ప్రసాద్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లిరూరల్: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలని డిమాండ్ చేస్తూ సత్తుపల్లిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహారదీక్షలు మంగళవారం మూడో రోజుకు చేరాయి. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు గోళ్లమూడి శ్రీనివాసరావుమాదిగ, పరిగడుపు లక్ష్మణ్, తాళ్ల అర్జున్, గొల్లమందల ముత్తారావు, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, గంధం రాఘవ, కావూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

బోనకల్‌లో..

బోనకల్: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సునీల్‌మాదిగ డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మందా అశోక్‌మాదిగ, చిలకా నాగరాజు, కంచర్ల ప్రభాకర్, తోటపల్లి చిన్నసైదులు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన సమ్మె..



కల్లూరు: మాట్లాడుతున్న కల్యాణం వెంకటేశ్వరరావు

మధిర: సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు నిరవధిక సమ్మెకు దిగగా మంగళవారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఐసీడీఎస్ ఎదుట ధర్నా నిర్వహించారు. వైఎస్సార్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. వారికి సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు శీలం నర్సింహారావు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహారావు, పడకండి మురళి, మండవ ఫణీంద్రకుమారి, తేలపోలు రాధాకృష్ణ తదితరులు మద్దతు పలికారు.

సత్తుపల్లి మండలంలో..

సత్తుపల్లిరూరల్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన సమ్మె మంగళవారం రెండో రోజుకు చేరింది. స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట అంగన్‌వాడీ ఉద్యోగులు నిరసన తెలిపారు. మోరంపూడి పాండు, రావుల రాజబాబు, నిమ్మగడ్డ రామకృష్ణ, కొలికపోగు సర్వేశ్వరరావు, జాజిరి శ్రీనివాసరావు, ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు వి.సుశీల, పి.ఉదయశ్రీ, ఎస్.జీవమ్మ, షకీనా, నాగేంద్ర, విజయలక్ష్మి, రామేశ్వరి, పుష్ప, కళావతి, రాజ్య లక్ష్మి, హైమావతి, శాంతకుమారి, లక్ష్మి, బూసమ్మ, పద్మ, జె.లలిత, రత్నకుమారి పాల్గొన్నారు.

కల్లూరులో..

కల్లూరు: అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని సీఐటీయూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆయనతోపాటు తన్నీరు కృష్ణార్జునరావు, చలమల విఠల్ మద్దతు తెలపగా మేరి, ప్రేమాభాయ్, వాణిశ్రీ, నాగమణి, బి.జ్యోతి, నిర్మల, వేమిరెడ్డి శ్రీదేవి, ప్రమీల, ప్రభావతి, విఘ్నేశ్వరి, రాధ తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి సాయుధ పోరాట వారోత్సవాలు

చింతకాని: మండలంలోని ప్రొద్దుటూరులో ఈ నెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్‌రావు కోరారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, నాయకులు పాల్గొంటారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

రెండో విడత గొర్రెల పంపిణీ



ప్రజాప్రతినిధులు పంపిణీ చేసిన గొర్రెలు

ముదిగొండ: మండలంలోని మేడేపల్లిలో మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యాన రెండో విడత లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేశారు. మేడేపల్లిలో ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ సామినేని హరిప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పండ్రేపల్లిలో 20 మందికి, బాణాపురంలో ఏడుగురికి, సువర్ణాపురం, న్యూలక్ష్మీపురం గ్రామాల్లో 48 మందికి, పెద్దమండవలో 10 మందికి, మేడేపల్లిలో ఆరుగురికి గొర్రెలను అందించారు.

పారదర్శకంగా గొర్రెలు పంపిణీ చేయాలి

పెనుబల్లి: గొర్రెల పంపిణీలో దళారులు, రాజకీయ నాయకుల జోక్యం లేకుండా పారదర్శకంగా పూర్తిచేయాలని గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం (జీఎంపీఎస్) రాష్ట్ర కమిటీ సభ్యుడు మామిళ్ల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని వీఎం బంజర్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డీడీలు చెల్లించి నెలలు గడుస్తున్నా గొర్రెలు పంపిణీ చేయకపోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 22న చేపట్టనున్న ఖమ్మం కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు.

అష్టగుర్తి మాజీ సర్పంచ్ మృతి



పిచ్చారావు (ఫైల్)

వైరారూరల్: మండలంలోని అష్టగుర్తి మాజీ సర్పంచ్ అమరనేని పిచ్చారావు (73) మంగళవారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పిచ్చారావు బెంగుళూరులోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉండగా, బుధవారం అష్టగుర్తిలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు 20వరకు అవకాశం

కల్లూరు: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యాన పదో తరగతి, ఇంటర్ మీడియట్‌లో ప్రవేశాలకు ఈ నెల 20వ తేదీ వరకు గడువు పొడిగించారు. ఈ విషయాన్ని కల్లూరులోని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఎస్‌కే ఇస్మాయిల్ తెలిపారు. చదువు మధ్యలో మానివేసిన వారితో పాటు ఉద్యోగోన్నతుల కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అపరాధ రుసుంతో ఈ నెల 20వ తేదీ వరకు ప్రవేశాలకు అవకాశముందని, వివరాలకు 99858 35115, 70935 54882 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

బీజేపీని ఓడించాలి

కొణిజర్ల: మతోన్మాద బీజేపీ పార్టీతో పాటు ఈ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని ఏఐకేఎంఎస్ నాయకుడు షేక్ ఖాసీం పిలుపునిచ్చారు. మండలంలోని సింగరాయపాలెంలో మంగళవారం జరిగిన రామనబోయిన శ్రీనివాసరావు సంతాప సభలో ఆయన మాట్లాడారు. గుగులోత్ బాబు, ఇరుకుల లాలయ్య, ఇస్లావత్ కృష్ణ, భూక్యా రవి, రమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఫ్లెక్సీల వివాదం

వైరారూరల్: మండలంలోని సిరిపురంలో బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కోశారు. గ్రామంలో సోమవారం మదన్‌లాల్ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు రాత్రి వరకు బాగానే ఉన్నా, మంగళవారం ఉదయం కల్లా ఒక ఫ్లెక్సీని తొలగించడంతో పాటు కొన్నింటిని బ్లేడ్లతో కోశారు. పార్టీలోని ప్రత్యర్థులే ఈ పని చేశారని పేర్కొన్న మదల్‌లాల్ వర్గీయులు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

పంటలను కాపాడాలి

తల్లాడ: మండలంలోని కుర్నవల్లిలో కోతుల బెడద నుంచి పంటలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం నాయకులు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రామ కార్యదర్శి వెంకటేశ్‌కు వినతిపత్రం అందజేశాక రైతు సంఘం నాయకుడు శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడారు. అయిలూరి శేషిరెడ్డి, పిచ్చిరెడ్డి, వెంకటశేషిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, గుర్రాల చిన్న వెంకటరెడ్డి పాల్గొన్నారు.

టీసీసీ మండల అధ్యక్షుడిగా వేణుబాబు

కల్లూరు: తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ (టీసీసీ) కల్లూరు మండల అధ్యక్షుడిగా పాస్టర్ వేణుబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం కల్లూరులోని యూఈఎం చర్చిలో ఆయనకు రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ సుదర్శనం నియామకపత్రం అందజేశారు.

ఆర్టీసీ కార్గో సేవలు ప్రైవేట్‌కు..



మాట్లాడుతున్న మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ హరివర్మ

కల్లూరు: కల్లూరులోని బస్టాండ్‌లో ఆర్టీసీ కార్గో సేవలు మొదలయ్యాయి. ఇక్కడ కార్గో బాధ్యతలను ఓ ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించగా మంగళవారం రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు ప్రారంభించారు. అనంతరం ఖమ్మం రీజియన్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ హరివర్మ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఆర్టీసీ ఆధ్వర్యాన కొనసాగిన సేవలను ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించినట్లు తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయని, వివరాలకు 72839 06209 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యోగులు, నాయకులు ఎస్‌కే మునీర్‌పాషా, బీవీ రావు, కిన్నెర ఆనందరావు, అనిల్, మారేశ్వరరావు, పెడకంటి రామకృష్ణ, బొప్పన రామారావు, మద్దినేని శ్రీనివాసరావు, దార్ల నర్సింహారావు, కృష్ణారావు, ఖమ్మంపాటి రమేశ్, బొల్లం నాగరాజు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి'లో రాజకీయ జోక్యం వద్దు



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఏన్కూరు: రాష్ట్రప్రభుత్వం అమలుచేయనున్న గృహలక్ష్మి పథకంలో రాజకీయ నాయకుల జోక్యం లేకుండా అర్హులకు వర్తింపజేయాలని ప్రజాపంథా నాయకుడు ఎస్.కే.లాల్‌మియా కోరారు. ఈ సందర్భంగా తహసీల్ కార్యాలయం ఉద్యోగి చంద్రకళకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వడంతో ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. నాయకులు కె.వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, గోపులు, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

'విజయ'లో ప్లేస్‌మెంట్ ప్రోగ్రామ్



శిక్షణలో పాల్గొన్న విద్యార్థులతో యాజమాన్యం

కొణిజర్ల: మండలంలోని తనికెళ్లలో విజయ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్, నాలెడ్జ్ డెవలప్‌మెంట్(టాస్క్) ఆధ్వర్యాన ప్లేస్‌మెంట్ సపోర్ట్ మెంటరింగ్ ప్రోగ్రాం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా సంస్థల బాధ్యులు అభిలాష, సయూజ్, బి.బాలు తదితరులు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఉద్యోగాల సాధనకు పెంపొందించుకోవాల్సిన సామర్థ్యాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించి పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జాన్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ వి.చిన్నయ్య, ట్రెనింగ్ ప్లేస్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

మోడల్ కళాశాలలో 15న స్పాట్ అడ్మిషన్లు

కారేపల్లి: కారేపల్లిలోని తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 15న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో కళాశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ మహ్మద్ అక్తర్ రుజమాన్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గురుకులంలో ఔట్ సోర్సింగ్ సిబ్బంది నిరసన



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో పలువురు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మంగళవారం నల్లరిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు జి.వెంకటరమణ, బి.బాలాజీ మాట్లాడుతూ.. పదిహేనేళ్లుగా చాలీచాలనీ వేతనాలతో పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయడంతో పాటు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో రేణుక, సరిత, కల్పన తదితరులు పాల్గొన్నారు.